
# ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు సెల్ ఫోన్లు తీసుకురావద్దు

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**కృష్ణ,(ప్రజా జ్యోతి)**
మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా నారాయణపేట జిల్లాలోని మక్తల్, నియోజకవర్గం , కృష్ణ, మండలాలలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే ఓటింగ్ కి వచ్చే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు సెల్ ఫోన్లు

- మిగతా 2లో..

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





మంగళవారం, డిసెంబర్ 16, 2025 | పేజీలు: 6




- -బల్లెం పోటు కంటే వెన్నుపోటు ఎక్కువ
- -గుండెపోటు కన్నా వెన్నుపోటు ఎక్కువ
- -వెనక జనం ఉన్నారని ఎగిరి పడకు
- -వెన్నుపోటు పొడిచే వాడు వెనక నుంచే వస్తాడు
- -మన ముందు పొగడటం మన వెనక తిట్టడం
- -వెన్నుపోటు దారులకు పార్టీలలో స్థానం లేదు
- -ఎక్కడైతే స్వచ్ఛందంగా ఉండాలి అనుకుంటే అక్కడికి వెళ్ళండి



# బల్లెంపోటు కన్నా వెన్నుపోటు ఎక్కువ

**కొల్లాపూర్ డిసెంబర్ 15 ప్రజాజ్యోతి**
గ్రామాలలో పార్టీలో వెన్నుపోటు దారులు ఇన్ఫార్మర్లు కొంతమంది ఉన్నారు ఈరోజు మన పార్టీ అభ్యర్థి ఓడిపోవడానికి కారణం ఒక నలుగురు ఐదు మంది ఇన్ ఫార్మర్లు కారణం. గుండెపోటు తప్పదు నమ్మకం ఎక్కువైతే వెన్నుపోటు తప్పదు, గుండెపోటు కన్నా వెన్నుపోటు చాలా ప్రమాదకరం దురదృష్టకరంగా గుండెపోటు వస్తే బతుకు వచ్చును కానీ వెన్నుపోటు మాత్రము భరించలేము ఇది గ్రామాలలో పార్టీలలో తెలుసుకోవాలని గ్రామ యువకుల ఆలోచనలు ప్రజల గుసగుసలు.కానీ వాళ్లు మనస్ఫూర్తిగా ప్రచారాలకు దూరంగా ఉండి అభిమానం ఉంటే ఓటు వేయాలి లేకుంటే మన పార్టీ మనుగడ దెబ్బ తింటుంది అని గ్రామాలలో పార్టీ కార్యకర్తల అభిప్రాయాలు.గ్రామాలలో అభ్యర్థులు ఓడిన అభ్యర్థుల కన్నీటితో మన ఊరుకు ఉసురు తగులుతుందని కార్యకర్తలు గ్రామాలలో గుసగుసలు.ఎలక్షన్ ప్రచారంలో అభ్యర్థుల వెంట ఉండీ వెన్నుపోటు పొడిచిన వెన్నుపోటు దారులు గ్రామ యువకుల ద్వారా విజ్ఞప్తి నెక్స్ట్.జరగబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ

- మిగతా 2లో..

కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో

# గెలిపించండి

ఎన్నికల ప్రచారం రోడ్ షోలో
తెలంగాణ రాష్ట్రమంత్రి వాకిటి శ్రీహరి



**నర్వ డిసెంబర్ 15 ప్రజా జ్యోతి**
నారాయణపేట జిల్లా నియోజకవర్గంలో ని నర్వ మండలాల్లోని లంకాల, రాయ కోడ్, పాతర్చేడ్,పలు గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు రాష్ట్ర క్రీడ పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పర్యటించారు ఈ సందర్భంగా నర్వ మండలంలోని లంకాల, రాయికోడు, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల

- మిగతా 2లో..



## మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా

# నిర్వహించాలి

– ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచనలు



**మహబూబ్‌నగర్ డిసెంబర్ 15 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు.

- మిగతా 2లో..

# ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు సెల్ ఫోన్లు తీసుకురావద్దు

తీసుకురావద్దని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు అవసరమైన చోట అదనపు బలగాలను కూడా మోహరిస్తున్నట్లు వెల్లడించారు. పోలింగ్‌కు వచ్చే ఓటర్లు ఎట్టి పరిస్థితుల్లో సెల్ ఫోన్లు తీసుకురావద్దని జిల్లా ఎస్పీ స్పష్టంగా సూచించారు. మొదటి విడత, రెండో విడత పోలింగ్‌ల సమయంలో ఓటర్లు సెల్ ఫోన్లు తీసుకురావడం వల్ల వాటిని పోలింగ్ కేంద్రంలోకి అనుమతించకపోవడంతో, అత్యవసరంగా బయట ఉన్న వ్యక్తులకు సెల్ ఫోన్లు అప్పగించడం జరిగిందన్నారు. అయితే, ఓటు వేసి వచ్చేవరకు సెల్ ఫోన్ ఇచ్చిన వ్యక్తి అందుబాటులో లేకపోవడంతో పలు చోట్ల మిస్సింగ్ కేసులు నమోదు కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు.
ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉండేందుకు, మూడో విడత పోలింగ్‌కు వచ్చే ఓటర్లు పోలింగ్ కేంద్రాల పరిధిలోకి సెల్ ఫోన్లు, వాటర్ బాటిళ్లు, ఇంకు బాటిళ్లు తదితర నిషేధిత వస్తువులు తీసుకురావద్దని జిల్లా ఎస్పీ మరోసారి సూచించారు.
అలాగే, ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు అధికారుల సూచనలను పాటిస్తూ, శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వకుండా, ఇన్సిడెంట్ ఫ్రీగా పోలింగ్ పూర్తి చేయడమే జిల్లా పోలీసుల లక్ష్యమని ఎస్పీ తెలిపారు.

## మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కేటాయించిన ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, పి.ఓ. డైరీలో పేర్కొన్న నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలన్నారు. శిక్షణ సమయంలో ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల రోజున సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో అందుకునే పోలింగ్ సామగ్రిని పి.ఓలు, ఓ.పి.ఓలు జాగ్రత్తగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్‌లు ఎన్నికల విధులు, పోలింగ్ నిర్వహణపై వివరంగా శిక్షణ అందించారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి రామ్‌మోహన్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంఓ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

తరఫున ఉదయం నుండి జోరుగా ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలన్నారు నర్వ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఇప్పటికే వేలకోట్ల రూపాయలతో మక్తల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. లంకల గ్రామంలోని అన్ని విధాలుగా సిసి రోడ్లు డ్రైనేజీలతోపాటు ఇందిరమ్మ ఇండ్లను పెన్షన్లను పెంచుతూ అభివృద్ధి చేస్తామన్నారు, రాయికోడు గ్రామము నుండి మక్తల్ వరకు బీటీ రోడ్డు నీ ఇష్టం అన్నారు, కాంగ్రెస్ మద్దతుదారులైన సర్పంచ్ లను గెలిపించడం ద్వారా గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలియజేశారు. రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని గుర్తు చేశారు. కొత్త రేషన్ కార్డులు, పేదవాడికి సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం లాంటి అనేక పథకాలను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. ఇప్పటికే ఇందిరా మహిళా శక్తి స్వయం సంఘాలతో పెట్రోల్ బంక్ లు, ఆర్టిసి అద్దె బస్సులు నడిపిస్తున్నారని తెలిపారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

నర్వ మండలంలోని కల్వాల్, శ్రీపురం, రాయికోడ్, రాచపల్లి, ఉందేకోడ్ లలో ఎన్నికల ప్రచారం లో విస్తృతంగా పర్యటించారు మంత్రి వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపిస్తే ఆయా ఊర్ల అభివృద్ధికి బాటలు వేసిన వారమవుతామన్నారు. మీ అందరి ఆశీర్వాదం వల్ల నేను సర్పంచ్ గా, జడ్పీటీసీ గా, ఎమ్మెల్యేగా, మంత్రిగా ఏదిగానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎంత ఎదిగినా నేను మీలో ఒక్కడినే అనే విషయం మరచిపోవద్దన్నారు. గ్రామాల్లో ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా నా వద్దకే వచ్చి తెలుపొచ్చన్నారు మంత్రి. మూడో దశలో జరిగే పంచాయతీ ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ మద్దతుదారులైన సర్పంచులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అన్నీ గ్రామాల్లో మంత్రి గారి పర్యటనకు ప్రజలు భారీ గా తరలివచ్చారు. ఈ కార్యక్రమాలలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.శం. చెన్నయ్య సాగర్, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఊరు అభివృద్ధి కావాలో, ఆగం కావాలో ప్రజల ఆలోచించాలి


**-కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థిని గెలిపించాలి పెద్దమారూర్**
**-గ్రామంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జరుగుతుంది**
**-సన్న బియ్యంతో పేదవాళ్ల కడుపు నింపుతుంది కాంగ్రెస్ ప్రభుత్వ**
**-కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్లే**



**చిన్నంబావి డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కేతాపాగ జయమ్మ లక్ష్మయ్య ను గెలిపించాలని సింగిల్ విండో వైస్ చైర్మన్ బిళ్ళ కంటి విద్యాసాగర్ రావు కోరారు గ్రామంలో కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ వార్డు అభ్యర్థులకు మద్దతుగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు గ్రామం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు అలాగే సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి ఊరును బాగు చేసుకుంటారో... వేరే వాళ్లకు ఓటు వేసి ఊరును ఆగం చేసుకుంటారో ప్రజలు ఆలోచించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి చుక్కారావ్ హనుమంతరావు మాజీ సర్పంచ్ ఉషనయ్య మాజీ ఉప సర్పంచ్ నరేంద్ర గౌడ్ పి రాజ్ కుమార్ ఎస్ శ్రీనివాసులు కే గోపాల్ కే కురుమయ్య కె శివ కె రామకృష్ణ మూలే రామకృష్ణ పురేందర్ నాయుడు గొల్ల కురుమయ్య మూగి వెంకటేశ్వర్లు మద్దిలేటి కేశవ కృష్ణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు

### బిఆర్ఎస్ పార్టీలో గెలిచిన నూతన సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 15:అలంపూర్ నియోజకవర్గం ఐజ మండలం సంకపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీలో గెలుపొందిన అభ్యర్థి రాజీవ్ జాగిర్ధర్. సోమవారం రోజున ఐజ మాజీ సింగల్ విండో సంకాపురం రాముడు ఆధ్వర్యంలో శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ నీ మర్యాధపూర్వకంగా కలవగా బిఆర్ఎస్ పార్టీలో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థి జగిర్దర్ ను కాంగ్రెస్ కండువా కప్పిపార్టీలో కి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్.




## బల్లెంపోటు కన్నా వెన్నుపోటు ఎక్కువ

ఎలక్షన్ కార్యక్రమాలకు దూరంగా ఉంటే మంచిది
లేకపోతే గ్రామాలలో పార్టీలు దెబ్బతీసే విధంగా చేయకండి కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసినట్టే మోకాళ్ళకు మసిరోసినట్టు ఉంటుంది. వెనక జనం ఉన్నారని ఎగిరి పడకు వెన్నుపోటు పొడిచే వాడు వెనక నుంచే వస్తాడు ఆలోచించండి ప్రజలారా,
మన గ్రామంలో పార్టీ నుంచి ఓడిపోయిన అభ్యర్థికి పార్టీ పెద్దలు నాయకులు మన గ్రామ వెన్నుపోటు దారులను గుర్తించాలి అప్పుడే పార్టీలు బలోపేతం బలంగా ఉంటుంది అని యువకుల అభిప్రాయం.పార్టీలో ఉన్న పెద్ద మనుషుల మోకాళ్ళకు మసీదుముగా ప్రవర్తించిన ఇన్ఫార్మర్ల గమనించాలి
మీరు ఏక్కడ అయితే స్వచ్ఛందంగా ఉండాలనుకుంటే అక్కడికి వెళ్ళండి
కానీ పార్టీలో ఉన్నామని చెప్పి వేరే పార్టీలకు ఊడిగం చేసే నాయకులు మాకు అవసరంలేదు
పార్టీకి గట్టిగా పని చేసే కార్యకర్తలు నాయకులు పెద్దమనుషులు చాలామంది ఉన్నారు మీలాంటి వెన్నుపోటు దారులు పార్టీలో అవసరం లేదు. దయచేసి ఇది గమనించి పెద్ద మనసుతో మీరు గమనించి పార్టీలకు మేలు చేస్తారని గ్రామాలలో యువకుల అభిప్రాయం.పార్టీ కోసం నిద్రాహారాలు నిరు అన్నం లేకున్నా పార్టీ కోసం పనిచేసే వాళ్లు చాలామంది ఉన్నారు. నేటి మనసులో లక్ష్యం మన ముందు పొగడటం మన వెనుక తిట్టడం మనం బాగుపడుతుంటే ఏడవడం మనం బాధపడుతుంటే నవ్వడం మనతో తీయని మాటలు చెప్పడం మన వెనక ఉంటూ వెన్నుపోటు పొడవడం ఆలోచించండి గ్రామ ప్రజలు మేధావులు గ్రామాలలో యువకుల అభిప్రాయం.దయచేసి మీరు మనస్ఫూర్తిగా సైలెంట్ గా ఉండి పార్టీ కోసం పనిచేయండి గ్రామ అభివృద్ధి కొరకు యువకులము పాటుపడతాం అభివృద్ధి చేద్దాం.

## దామరగిద్దలో కాంగ్రెస్ ఘనవిజయం

### - శ్రీ బలబీమ సేన స్వామికి మొక్కు తీర్చుకున్న కార్యకర్తలు



**దామరగిద్ద, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):** దామరగిద్ద గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కనికి రెడ్డి ఆదివారం జరిగిన స్థానిక పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. ఈ విజయోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆనందోత్సాహాలతో శ్రీ బలబీమ సేన స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా గ్రామమంతటా కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. కార్యకర్తలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కనికి రెడ్డి నాయకత్వంలో గ్రామాభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలిపారు.

## దామరగిద్ద గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం

దామరగిద్ద డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):
దామరగిద్ద గ్రామంలో ఆదివారం నిర్వహించిన పంచాయతీ ఎన్నికలు ఉత్కంఠభరితంగా సాగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రజల విశ్వాసాన్ని సంపాదించి ఘన విజయాన్ని నమోదు చేశారు. దామరగిద్ద 7వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. స్వరూప బిఆర్ఎస్ అభ్యర్థి పుట్టి అంజప్ప స్వతంత్ర అభ్యర్థి మాదేపల్లి రవిలను మట్టికరిపిస్తూ 47 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. చివరి వరకు ఆసక్తికరంగా సాగిన పోటీలో స్వరూప విజయం సాధించడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. అదేవిధంగా దామరగిద్ద గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అద్దన్ కనికి రెడ్డి ఏడు వందల రెండు (702) ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఈ విజయం గ్రామ ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీకి లభించిన ఆదరణకు నిదర్శనంగా పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే సోమవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున గెలిచిన అభ్యర్థులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో మిఠాయిలు పంచుతూ నినాదాలు చేస్తూ సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ విజయంతో దామరగిద్ద గ్రామంలో అభివృద్ధి పనులకు కొత్త ఊపొస్తుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# డిసెంబర్ 31 నుంచి జరిగే సిఐటియు జాతీయ మహాసభ జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు

**వంగూర్ డిసెంబర్ 15 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల కేంద్రంలో సోమవారం 31 డిసెంబర్ 2026 వరకు విశాఖపట్నంలో జరుగు సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివ రాములు కార్మికులకు పిలుపునిచ్చారు. ఆయన సోమవారం వంగూరు మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర సిఐటియు జెండాను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి చేపట్టిన కార్యక్రమాలు సాధించిన విజయాలు ఎదురైన అడ్డంకులను మహాసభలో చర్చించి భవిష్యత్తు కర్తవలను నిర్ణయం చేస్తుందని అన్నారు .కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా అధికారంలో ఉండి కార్మిక హక్కులను ఆ రాసిందని విమర్శించారు కనీస వేతనను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు .29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్లుగా విభజించి కార్మికులకు నష్టం కలిగించి యజమానులకు అనుకూలంగా ఉండేటట్లుగా తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ కోడ్లను రద్దు చేయాలని ఎన్నో ఆందోళన కార్యక్రమాలను చేపట్టినప్పటికీ పెడచెవిన పెట్టిందని అన్నారు స్కీమ్ వర్కర్స్ గా పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కనీస వేతనం రిటైర్మెంట్ బెనిఫిట్ ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించకుండా వారితో ఎట్టి చాకిరీ చేయించుకుంటుందని అన్నారు రోజు రోజుకు నిత్యవసర ధరలు తిరుగుతున్న తగ్గించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని అన్నారు. ఇప్పటికైనా కార్మిక ప్రజా



వ్యతిరేక విధానాలను మానుకోకపోతే భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు ఉద్ధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. మహాసభలను జయప్రదం చేయడానికి కార్మికులంతా తరలి వెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు రాఘవేందర్ భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు మరియు వార్డు మెంబర్ బండపల్లి భాస్కర్ పదో వార్డ్ మెంబర్ మురళి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయకురాలు అరుణ, వెంకటయ్య ,బాలనారాయణ కృష్ణయ్య ,లక్ష్మమ్మ ,అంకమ్మ పర్వతాలు ,తదితరులు పాల్గొన్నారు.

# బీమా రంగంలో ఎఫ్ డి ఐ పెంపు అనవసరం

**గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 15:**

గద్వాల ఎల్ఐసి బ్రాంచ్ ఆఫీస్ ఆవరణలో సోమవారం రోజున ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది ప్రెస్ మీట్ లో ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు,రాఘవేంద్ర, ఉదయ్ కుమార్,సూరజ్, లక్ష్మీకాంత్,కృష్ణ చైతన్య, ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రంగారావు మాట్లాడుతూ..భీమా రంగంలో ఎఫ్‌డీఐ పెంపు అనవసరం- రంగారావు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం2025 డిసెంబర్ 12న ప్రో-క్యాపిటల్ ఆర్థిక సంస్కరణలకు ఆమోదం తెలిపింది.వీటిలో భీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఎఫ్ డి ఐ పరిమితిని100 శాతానికి పెంచడం మరియు భీమా చట్టాల సవరణ బిల్లుకు ఆమోదం ఇవ్వడం కూడా ఉన్నాయి.1999లో ఐఆర్‌డీఏ బిల్లును ఆమోదించడం ద్వారా భీమా రంగాన్ని జాతీయీకరణ నుండి విముక్తం చేశారు.అప్పటి నుంచి విదేశీ భాగస్వాములతో కూడిన అనేక ప్రైవేట్ భీమా సంస్థలు జీవత భీమా మరియు సాధారణ భీమా రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి.ఈ సంస్థలకు వ్యాపారం నిర్వహించడానికి మూలధనం ఎప్పుడూ సమస్యగా లేదు. వాస్తవానికి,భీమా రంగంలో వినియోగిస్తున్న మొత్తం మూలధనంలో ఎఫ్‌డీఐ వాటా కేవలం సుమారు 32 శాతమే. ఇలాంటి పరిస్థితుల్లో, భీమా రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని 100 శాతానికి పెంచి విదేశీ మూలధనానికి సంపూర్ణ స్వేచ్ఛ ఇవ్వడం అనారోగ్యకరమైన నిర్ణయం.ఈ నిర్ణయం భారత ఆర్థిక వ్యవస్థకే కాకుండా దేశీయ భీమా సంస్థలకు కూడా తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు చూపిస్తుంది.ఇప్పటికే ఉన్న భీమా సంస్థలను బలవంతంగా స్వాధీనం చేసుకునే అవకాశాలు కూడా ఉన్నాయి.విదేశీ మూలధనానికి సంపూర్ణ స్వేచ్ఛ మరియు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల భీమా రంగం క్రమబద్ధంగా అభివృద్ధి చెందకుండా, లాభాలపై మాత్రమే దృష్టి కేంద్రీకృతమవుతుందని, ప్రజలకు మరియు వ్యాపార రంగానికి అవసరమైన భద్రత అందించడంలో వెనుకబడుతుందని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ గట్టిగా నమ్ముతోంది.ఇది భారత సమాజంలోని అణగారిన వర్గాల ప్రయోజనాలపై తీవ్ర దుష్ప్రభావం చూపిస్తుంది.అంతేకాకుండావిదేశీ మూలధనం దేశీయ పొదుపులకు ప్రత్యామ్నాయంగా ఎప్పటికీ ఉండలేదు అలాంటి పరిస్థితుల్లో, దేశీయ పొదుపులను విదేశీ మూలధనానికి అప్పగించడం ఆర్థికంగా గానీ, సామాజికంగా గానీ ఏ మాత్రం సమంజసం



కాదు.సంక్షేమ రాష్ట్రంగా ఉన్న భారత్‌లో, అందరి పౌరులకు లాభం చేకూరే విధంగా ఆర్థిక అభివృద్ధి కోసం పొదుపులపై ప్రభుత్వ నియంత్రణ మరింత అవసరం.భీమా రంగంలో ప్రతిపాదించిన ఈ సవరణలు భీమా సంస్థలను భీమ్యేతర సంస్థలతో విలీనం చేయడానికి అనుమతి ఇవ్వడం పార్లమెంటరీ పర్యవేక్షణను పక్కన పెట్టి ఐఆర్‌డీఏకు విస్తృత అధికారాలు కల్పించడం మధ్యవర్తులకు ఒకసారి మాత్రమే నమోదు వన్‌టైం రిజిస్ట్రేషన్ విధానంబీ విదేశీ రీ-ఇన్సూరర్లకు నెట్ ఓన్డ్ ఫండ్స్ నోఫ్ పరిమితిని ప్రస్తుత రూ.5,000 కోట్ల నుంచి రూ.1,000 కోట్లకు తగ్గించడం వంటి చర్యలు 1956కు ముందు ఉన్న పరిస్థితులను మళ్లీ తీసుకువచ్చే ప్రమాదం ఉంది. అప్పట్లోనే జీవత భీమా వ్యాపారాన్ని జాతీయీకరించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఏర్పడింది.భీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఎఫ్ డి ఐ పరిమితిని పెంచాలనే నిర్ణయాన్ని అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం ఎ ఎల్ ఎల్ తీవ్రంగా ఖండిస్తూ ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తోంది. అలాగే బీమా చట్టాలు బీమా చట్టం1938 ఎల్ఐసీ చట్టం1956 మరియు ఐఆర్‌డిఏ చట్టం1999 లను సవరించాలనే వెనుకబాటు ఆలోచనకు ప్రభుత్వం పూనుకోవద్దని హెచ్చరిస్తోంది.కార్పొరేట్ పక్షపాతంతో కూడిన ఆర్థిక విధానాల నుంచి ప్రజాకేంద్రీకృత విధానాల వైపు ప్రభుత్వం మళ్లాలని డిమాండ్ చేస్తోంది. కార్పొరేట్ రంగం లాభాల కంటే ప్రజల ప్రయోజనాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలి.ఈ నిర్ణయాన్ని అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండిస్తుంది అని గద్వాల బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి రంగారావు తెలియజేశారు.

# "పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకున్న ఉద్యోగులు


**చిన్నంబావి, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి)**

మూడవ విడత ఎన్నికల విధులకు హాజరయ్యే చిన్నంబావి మండలంలోని ఉద్యోగులు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లను సోమవారం వేశారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మూడవ విడత ఎన్నికల విధులకు వెళుతున్న ఉద్యోగులు ఆర్డర్ కాపీ ఆధారంగా బ్యాలెట్ ఓట్లు వేసుకునేందు కు దరఖాస్తు చేసుకోవడంతో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకున్నారు మండలంలో ఉద్యోగులు ఓట్లను పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఎంపీడీఓ ఆదర్శ్ కుమార్ గౌడ్ తెలిపారు.



# నేటి నుండి రామాలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు

**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 15 ప్రజా జ్యోతి**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీతా రామచంద్ర స్వామి ఆలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు 1972 నుండి ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే నేటి నుండి జనవరి 14 వరకు ప్రతిరోజు ప్రత్యేకంగా నిర్వహిస్తునట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ప్రత్యేక పూజలలో ప్రతిరోజు సుప్రభాత సేవ ఆరాధన,వేద మూర్తులైన బ్రాహ్మణులచే పాశుర పఠనం,తిరుప్పావై సేవా కాలం,సత్యసాయి సేవా సమితి నాగర్ కర్నూల్ వారిచే ప్రత్యేక భజనలు,ప్రత్యేక తీర్థప్రసాదాల పంపిణీ,సామూహిక కుంకుమార్చన గోదామాతకు పుష్పాభిషేకం భక్తుల గోత్రనామాలతో అర్చనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమమాలు మంగళవారం నాడు ప్రారంభం కావడంతో సాయంత్రం 6:00 గంటలకు ధనుర్మాసపు ప్రత్యేక పూజలు ప్రారంభించి,పాల్గొన్న భక్తులందరికి తీర్థప్రసాదాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

ఈ ప్రాంత భక్తులు ధనుర్మాస ప్రత్యేక పూజలలో పాల్గొని గోదాదేవి అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని ఆయన కోరారు.ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులకు ప్రసాదాలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.భక్తులు ధనుర్మాస పూజలకు రామాలయ ప్రధాన అర్చకులను నేరుగా లేదా 9440981253 లో సంప్రదించాలని కోరారు.

# ఈ నెల 18న,ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నీకి జట్ల ఎంపిక

**నాగర్ కర్నూల్ :15 డిసెంబర్ ప్రజా జ్యోతి**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ టోర్ని జట్లఎంపికను హైద్రా బాద్ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో క్రీడాకారులను ఎంపిక చేసినట్లు హెచ్.సీ.ఏమహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్.రాజశేఖర్ సోమవారం ఓ ప్రకటనలో తెలి పారు.నాగర్ కర్నూల్ జిల్లా జట్టును ఈనెల 18న,నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం,నల్లవెల్లి రోడ్డులోని క్రికెట్ మైదానంలో ఎంపిక చేస్తా మని,ఉదయం 10గంటలలోపు క్రీడాకారులు హాజరు కావాలని, క్రీడాకారులు ఆధార్ కార్డు,రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో రావాలని,22 నుంచి 26 వరకు లీగ్ మ్యాచ్‌లు ఉంటాయని,ఒక్కోక్క జట్టుకు 4 లీగ్ మ్యాచ్‌లు ఉంటాయని,లీగ్ మ్యాచ్‌ల ఆధారంగా ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక జరుగుతుందన్నారు.వివరాలకు నాగర్ కర్నూల్ జిల్లా ఇన్‌చార్జ్ సతీష్, మహమ్మద్ మోసిన్ లను (8919386105, 9885401701) సంప్రదించాలని అన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్ధి లక్ష్మీదేవమ్మ ఇంటింటి ప్రచారం

**చిన్నంబావి, డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండలంలో కాలూరు గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి లక్ష్మీదేవమ్మ ఇంటింటి ప్రచారం తిరిగి ప్రతి ఒక్కరికి చేతులు జోడించి మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాహిలా లను మరియు ఓటర్ మహాశయులను విజ్ఞప్తి చేస్తున్నది మన గ్రామంలో ఎలాంటి సమస్యలు వచ్చినా నేను ముందుండి మీ అందరికీ సహా యాసాకారాలు అందిస్తానని ప్రజలతో మమేకమై గ్రామంలో వీధివీధిలో వార్డులో ప్రచారం చేస్తూ అత్యధిక మెజార్టీతో నన్ను గ్రామ పరిపాలన అధికారిగా నియమించబడితే మన ఊరికి రోడ్లు తాగునీటి వసతి మహిళా సంఘాలకు లోన్లు వృద్ధులకు పెన్షన్లు మన ఊరికి కావాల్సిన మౌలిక సదుపాయాలను ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వంతో చర్చించి అన్ని విధాల సహాయ సహకారాలు చేస్తానని మీకు మాటిస్తున్నాను హామీ ఇస్తున్నాను సర్పంచి పదవి కొరకు రాలే ఊరికి సేవ చేయాలని నేను మీ ముందుకు వచ్చాను అంటూ ఓటర్లను ఆకర్ష ఎక్కుతురాలయితుంది ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి . తేజ రెడ్డి. తిరుపతయ్య.బుసిరెడ్డి. కుమారి. రాధమ్మ. సుమిత్ర. బాల్ రెడ్డి. తిరుపతయ్య. లక్ష్మి గ్రామస్తులు మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వీధి వీధిలో ప్రచారంలో జోరుగా సాగుతుంది



# ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- స్థానిక ఎన్నికల్లో 65 శాతానికి పైగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఘన విజయం
- మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో 7వ గ్యారంటీ అమలు
- ప్రజలు మోపిన బాధ్యత మరింత పెరిగింది



**మహబూబ్‌నగర్ డిసెంబర్ 15 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ప్రజా ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన విశ్వాసం, వారి ఆశీస్సులే గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘన విజయానికి మూలకారణమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ఇటీవల ముగిసిన స్థానిక పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని మహబూబ్‌నగర్ మరియు హన్వాడ మండలాల్లో 65 శాతం పైగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా , వార్డు సభ్యులుగా గెలుపొందడం ప్రజల స్పష్టమైన తీర్పుగా ఆయన అభివర్ణించారు. ఈసారి కాంగ్రెస్ పార్టీకి గణనీయంగా ఓట్ల శాతం మరియు సీట్ల శాతం పెరిగినట్లు తెలిపారు, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు గ్రామ గ్రామాన ప్రజలకు చేరుతున్నందువల్లే కాంగ్రెస్ పార్టీకి ఈ స్థాయి మద్దతు లభించిందని ఆయన స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల అనంతరం జరిగిన ఎంపీ ఎన్నికల్లోనే కాకుండా, తాజాగా జరిగిన స్థానిక పంచాయతీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటర్ల మద్దతు మరింత పెరగడం ప్రజలు ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకానికి ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. ఈ ఫలితాలు ప్రభుత్వ పనితీరుకు ప్రజలు ఇచ్చిన మద్దతు మాత్రమే కాకుండా, కాంగ్రెస్ పార్టీపై వారు మోపిన బాధ్యతను కూడా సూచిస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజలకు అండగా నిలిచే పార్టీ అని, మాటలకంటే చేతలతోనే ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న పార్టీగా నిలిచిందని ఆయన అన్నారు. గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, పేదల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల ఫలితాలు ప్రతిపక్షాలకు ప్రజలు ఇచ్చిన స్పష్టమైన సందేశమని, ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని రాజకీయాలకు ఇక కాలం చెల్లిందని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. ప్రజలు చూపిన విశ్వాసానికి తగ్గట్టుగా మరింత నిబద్ధతతో, బాధ్యతాయుతంగా పని చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతిపక్ష సర్పంచులు తన వద్దకు వచ్చినా ఎలాంటి వివక్ష లేకుండా సహకరిస్తామని, అందరినీ కలుపుకొని నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్.పి. వెంకటేష్, మారెపల్లి సురేందర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తమదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి తిప్పర్తి పవన్ రెడ్డి

- ఒక్కసారి సర్పంచ్ గా అవకాశం ఇచ్చి చూడండి
- గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం లోని చందాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి తమదైన శైలిలో సోమవారం ఉంగరం గుర్తు టీ షర్టులతో ప్రజలకు ఆకర్షించే విధంగా జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి తిప్పర్తి పవన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు సర్పంచ్గా ఆశీర్వదించి గెలిపిస్తే ప్రభుత్వ పరంగా సర్పంచ్లకు నెల వచ్చే వేతనాన్ని మొత్తాన్ని గ్రామ అభివృద్ధి కొరకు ఖర్చు చేస్తానని తిప్పర్తి పవన్ రెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ్య లోపం లేకుండా అనునిత్యం గ్రామం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపడతామన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు, పెద్ద ఎత్తున నిధులు సేకరించి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. తమ యొక్క సంకల్పం అవినీతి రహిత పాలన అందించడమే తమ ఏకైక లక్ష్యం అన్నారు. ఒక్క మారు చదువుకున్న వ్యక్తిగా నన్ను గ్రామ ప్రజలు ఓటు వేసి అత్యధికంగా మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు ఆయన వినమ్రంగ విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు పెద్దలు , పాల్గొన్నారు

## సర్పంచ్ గా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

నర్వ గ్రామ సర్పంచ్ అభ్యర్థి హనుమంత రెడ్డి

**నర్వ డిసెంబర్ 15 ప్రజా జ్యోతి**

నర్వ గ్రామ సర్పంచిగా నాకు ఓటేసి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని నర్వ గ్రామ సర్పంచ్ అభ్యర్థి తీలేటి హనుమంత రెడ్డి అన్నారు, సోమవారం నర్వ మండల కేంద్రంలోని ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా గ్రామములోని పురవీధుల గుండా గ్రామ ప్రజలతో కలిసి తన వర్గ వార్డ్ మెంబర్లు తోపాటు భారీగా ర్యాలీ నిర్వహిం చారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి సేవ చేయాలనే లక్ష్యంతో తను గ్రామ సర్పంచ్ ఎన్నికల బరిలో దిగానని ప్రజలకు తెలిపారు, మీరందరూ బాలు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే గ్రామాన్ని, డ్రైనేజీలు సిసి రోడ్లు తోపాటు, తీరుస్తూ గ్రామ అభివృద్ధిని చెయ్యాలనే లక్ష్యంతో ఉన్నానని ఆయన తెలిపారు, అధికార పార్టీ అండతో తాను అత్యధిక నిధులు తెచ్చి మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు, ర్యాలీ కార్యక్రమంలో మాదిరెడ్డి పద్మజా రెడ్డి, రవీందర్ రెడ్డి, డి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి అయ్యన్న, ఫజల్ శరణప్ప, టిఆర్ఎస్ నాయకులు, దండు అయ్యప్ప సుదీర్, కృష్ణయ్య,, కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# దక్షిణ తెలంగాణ ఆవిష్కర్తలకు కొత్త వేదిక

- డిసెంబర్ 20న మహబూబ్‌నగర్‌లో 'ఇన్నోవేషన్ పంచాయత్' : తెలంగాణ ఇన్నోవేషన్ సెల్

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 15 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

తెలంగాణ రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, ఔత్సాహిక వ్యవస్థాపకులను ప్రోత్సహించే దిశగా తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టి జీ ఐ సీ) కీలక ముందడుగు వేసింది. విజయవంతంగా కొనసాగుతున్న 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమాన్ని దక్షిణ తెలంగాణ ప్రాంతానికి విస్తరించుతూ, ఈ నెల 20న మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్నట్లు టి జీ ఐ సీ ప్రకటించింది. డిసెంబర్ 20, శుక్రవారం ఉదయం 10 గంటలకు మహబూబ్‌నగర్ ఐటీ టవర్‌లో ఈ కార్యక్రమం జరగనుంది. వనపర్తి, గద్వాల్, నారాయణపేట, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి ఆవిష్కర్తలు, స్టార్టప్ వ్యవస్థాపకులు, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా టి జీ ఐ సీ తెలిపింది.'ఇన్నోవేషన్ పంచాయత్' అనేది ఆవిష్కర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరమైన సహాయం మధ్య ఉన్న భౌగోళిక దూరాన్ని తగ్గించే ప్రత్యేక వేదికగా రూపొందించారు. తమ ఆలోచన, ఆవిష్కరణ లేదా వ్యాపార ప్రయాణంపై సందేహాలు ఉన్నవారికి రాష్ట్రస్థాయి నిపుణుల నుంచి వ్యక్తిగత మార్గదర్శకత్వం, సలహాలు పొందేందుకు ఇది మంచి అవకాశం. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు నిపుణులతో నేరుగా చర్చించి, వ్యాపార లేదా సాంకేతిక సవాళ్లను అక్కడికక్కడే పరిష్కరించుకునే అవకాశం ఉంటుంది. ఐడియా వాలిడేషన్, ప్రోటోటైప్ అభివృద్ధి, వ్యాపార విస్తరణ (స్కేలింగ్), ప్రభుత్వ కార్యక్రమాలు, ఇంక్యుబేషన్ సహాయం వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకత్వం అందించనున్నారు. అలాగే సంబంధిత ప్రభుత్వ విభాగాలు, సహాయక సంస్థలతో నేరుగా కనెక్షన్లు ఏర్పరుచుకునే వీలుంటుంది. రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులకు వనరులు సమానంగా అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు టి జీ ఐ సీ పేర్కొంది.




అంకురాలు, స్టార్టప్‌లకు అనుకూలమైన సమ్మిళిత వాతావరణాన్ని నిర్మించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతకు ఈ కార్యక్రమం నిదర్శనమని వెల్లడించింది. దక్షిణ తెలంగాణలోని ఐదు జిల్లాల ఆవిష్కర్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని టి జీ ఐ సీ పిలుపునిచ్చింది.

**తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టి జీ ఐ సీ)**

తెలంగాణ ప్రభుత్వ ఐటీ, ఎలక్ట్రానిక్స్ %ు% కమ్యూనికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో 2017లో స్టేట్ ఇన్నోవేషన్ పాలసీ కింద టి జీ ఐ సీ ఏర్పాటైంది. రాష్ట్రంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం, స్టార్టప్‌లు, వ్యవస్థాపకులు, ఆవిష్కరణ ఉత్సాహకులను కీలక భాగస్వాములుగా మార్చడం టి జీ ఐ సీ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోంది.

# కల్వరి ఎంబి చర్చ్ వద్ద భద్రతకు వెలుగు

-ఎంఎల్ఏ యెన్నం శ్రీనివాసరెడ్డి మంజూరుతో హైమాక్స్ లైట్ ఏర్పాటు

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 15 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

నగరంలోని కల్వరి ఎంబి చర్చ్ మెయిన్ గేటు వద్ద సోమ వారం ప్రజల భద్రత, రాత్రి వేళల్లో సౌకర్యం దృష్ట్యా హైమాక్స్ లైట్‌ను ఏర్పాటు చేశారు. పీసీసీ నాయకుడు ఎస్.ఏ వినోద్ కుమార్ ప్రత్యేక చొరవతో హై మాక్స్ లైట్ ఏర్పాటుకు ఎంఎల్ఏ యెన్నం శ్రీనివాసరెడ్డి వెంటనే మంజూరు చేశారు. చర్చ్ పరిసర ప్రాంతంలో వెలుతురు కొరత సమస్యను దృష్టికి తీసుకువచ్చిన స్థానిక నాయకుల అభ్యర్థనపై స్పందించిన ఎంఎల్ఏ, హైమాక్స్ లైట్ ఏర్పాటుకు అనుమతి ఇచ్చారు. దీంతో నేడు కల్వరి ఎంబి చర్చ్ మెయిన్ గేటు వద్ద లైట్ పోల్‌ను అధికారికంగా ఏర్పాటు చేసే పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో చర్చ్ సీనియర్ పాస్టర్ రేవ. వరప్రసాద్, చర్చ్ కౌన్సిల్ వైస్ చైర్మన్ బి.ఐ. జాకబ్, సెక్రటరీ జె.ఐ. డేవిడ్, ట్రెజరర్ టి.ఏ. స్టీవెన్‌తో పాటు నాయకులు పి. శామ్యూల్, ఇమ్మానియెల్ రాజ్, చిన్న రాజు, ప్రేమ్ రాజు తదితరులు పాల్గొన్నారు. లైట్ పోల్ ఏర్పాటు జరుగుతున్న దృశ్యం స్థానికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం చేసింది. హైమాక్స్ లైట్ ఏర్పాటు వల్ల చర్చ్‌కు వచ్చే భక్తులు, పరిసర నివాసితులకు భద్రత మరింత పెరుగుతుందని, రాత్రి వేళల్లో రాకపోకలు సులభమవుతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజల అవసరాలపై తక్షణ స్పందనతో ఈ సౌకర్యం కల్పించినందుకు ఎంఎల్ఏకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



# హన్వాడలో ప్రజాస్వామ్యానికి ఘన విజయం




## - నూతన ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఘన సన్మానం

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 15 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

స్థానిక పంచాయతీ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని చూరగొని విజయాన్ని సాధించిన హన్వాడ మండలంలోని నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు. క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన ప్రజాప్రతినిధులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలు ఇచ్చిన అధికారం బాధ్యతతో కూడుకున్నదని గుర్తు చేశారు. గ్రామాల్లో శాంతి, సమైక్యత, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తూ, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలను కలుపుకొని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామాలను ఆదర్శవంతమైన అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దడమే ప్రజాప్రతినిధుల ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, నిజమైన లబ్ధిదారుల జీవితాల్లో మార్పు తీసుకురావాలని అన్నారు. ఇందుకోసం ప్రజాప్రతినిధులు నేరుగా లబ్ధిదారులతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకొని, అర్హులకు పథకాల ఫలాలు అందేలా చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.

చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యపై ప్రత్యేక దృష్టి అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సూచించారు. గ్రామాల్లో ఎదురయ్యే సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజల సమస్యల విషయంలో ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు సేవకులుగా నిలబడి వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్.పీ. వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, మారేపల్లి సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మీడియా ఇన్‌చార్జ్ సీ.జే. బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో గెలుపు దిశగా దూసుకెళ్తున్న సర్పంచ్ అభ్యర్థి

- ఐనుల్ గ్రామ ప్రజలు సర్పంచ్ గా నన్ను ఆశీర్వదించి దీవిస్తే
- గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తా
- ఐనుల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి వలువాయి తిరుపతయ్య



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని అయినూరు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి గ్రామ ప్రజలతో కలిసి తమదైన శైలిలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి వలువాయి తిరుపతయ్య మాట్లాడుతూ ఒక్కసారి మా సామాజిక వర్గానికి మద్దతుగా నిలిచి సర్పంచిగా ఎన్నుకోవాలని గ్రామ ప్రజలకు ఆయన వినమ్రంగ విజ్ఞప్తి చేశారు. కాగా గ్రామంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా తమ ప్రయత్నాలు కొనసాగిస్తామన్నారు. గ్రామంలో సిసి రోడ్లతో పాటు వీధిలైట్లు త్రాగునీరు సమస్య లేకుండా పరిష్కరించడమే తమ ఏకైక లక్ష్యం అన్నారు. దీంతోపాటు సబ్బండ కులాల ప్రజల విద్యార్థినీ విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా మన గ్రామంలోనే ఎస్సీ ఎస్టీ హాస్టల్లో కల్పనకు కృషి చేస్తామన్నారు. కాగా సర్పంచ్ అభ్యర్థి అయిన తిరుపతయ్య ఐనోల్ గ్రామంలో సర్పంచ్గా విజయ దిశగా దూసుకెళ్తున్నట్టు గ్రామ ప్రజలు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఒక్క మారు యువకునికి అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. ప్రచార కార్యక్రమంలో నాయకులు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కొల్లాపూర్ లో మండలంలో టిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచులు.

**కొల్లాపూర్ డిసెంబర్ 15 ప్రజా జ్యోతి**


కొల్లాపూర్ మండలంలో మొత్తం గ్రామపంచాయతీలు 18. అందులో ఎనిమిది గ్రామపంచాయతీలు అందులో టిఆర్ఎస్ పార్టీ గెలుపొందినవి. గ్రామాలు. 1. చింతలపల్లి 2. మొలచింతలపల్లి 3. రామాపురం 4. రాజాపూర్. 5 సింగోటం, 6 ఎల్లూరు. 7. ఎనభెట్ల. 8. టిఆర్ఎస్ బిజెపి ఉమ్మడి అభ్యర్థి. సోమశిల. 9. మాచినేనిపల్లి. కొల్లాపూర్ మండలంలో విజయం సాధించిన సర్పంచ్ గ్రామాలు.

పెంట్లవెల్లి మండలంలో ఎనిమిది గ్రామపంచాయతీలు ఉన్నాయి. అందులో భాగంగా టిఆర్ఎస్ పార్టీ గెలుపొందిన గ్రామపంచాయతీలు 1. పెంట్లవెల్లి గ్రామపంచాయతీ, 2. గోపులాపురం. 3 సింగవరం. 4 తడకల తాండ. 5. మాద స్వామి నగర్ ఉమ్మడి అభ్యర్థి. పెండ్లవెల్లి మండలంలో ఐదు గ్రామపంచాయతీలు గెలుపొందాయి. అందులో ఒకటి టీఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ రెండు పార్టీలు కలసి బలపరిచిన అభ్యర్థి గెలుపొందారు.

పెద్దకొత్తపల్లి మండలలో 10 గ్రామ పంచాయతీలు టిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం. 1 ఆదిరాల 2 చిన్న కొత్తపల్లి 3 డిటిపూర్ 4 కల్వకోల్ 5 మరికల్ 6 ముష్టిపల్లి 7 పెద్దకొత్తపల్లి 8 సాతాపూర్ 9 పెద్ద కారు పాముల 10 మహాసముద్రం ఉమ్మడి అభ్యర్థి. 10 గ్రామ పంచాయతీలు గెలుపొందిన గ్రామాలు.

కోడేరు మండలంలో 16 గ్రామ పంచాయతీలు అందులో ఐదు గ్రామపంచాయతీలో టిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం. 1 ఎత్తం 2 తీగలపల్లి 3 భవాయిపల్లి 4 రాజాపూర్ 5 నర్సాయిపల్లి ఉమ్మడి అభ్యర్థి. 5 గ్రామపంచాయతీలు ఘనవిజయం. మూడు మండలాలలో సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించిన గ్రామాలు.

## గెలిచిన సర్పంచ్లకు శాలువాతో సన్మానించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి




**కొల్లాపూర్ డిసెంబర్ 15 ( ప్రజాజ్యోతి)**

కొల్లాపురం నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ నుండి నిలబడిన అభ్యర్థులు ఓటమి గురైన అభ్యర్థులను పట్టణ కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పిలిపించి ఓడిపోయిన అభ్యర్థులకు మనోధైర్యాలు చెప్పి ఓటమి గెలుపు సహజమే మనము ఎక్కడ తగ్గకుండా పది రోజులు నిరంతరం పనిచేసిన కార్యకర్తలకు అభ్యర్థులకు నా శిరసా వంచి అభినందనలు తెలియజేశారు. తక్కువ ఓట్లతో ఓడిన అభ్యర్థులను ఇంకా పార్టీకి భవిష్యత్తుగా మీరు పట్టుకొమ్మలుగా నిలబడి గ్రామాలలో ప్రజల పక్షాన పోరాటం చేసి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందే వరకు పోరాటం చేసి మళ్లీ వచ్చే జెడ్పిటిసి ఎంపీటీసీ ఎలక్షన్లో మన అభ్యర్థులను గెలిపించుకునే విధంగా ముందుకు సాగాలి అని ప్రెస్ మీట్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు. టిఆర్ఎస్ పార్టీ నుండి నిలబడి గెలిచిన అభ్యర్థులకు మాజీ ఎమ్మెల్యే శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు మళ్లీ అభ్యర్థులు మాజీ ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. గ్రామాలలో పార్టీ కార్యకర్తలు కంటికి కులుకు లేకుండా నిరంతరం పార్టీకి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు మీ కష్టాన్ని నష్టాన్ని భారత రాష్ట్ర సమితి పార్టీ ఎప్పుడు గుర్తిస్తుందని మాట్లాడారు. పెంట్లవెల్లి మండలం మంచాలకట్ట గ్రామంలో అధికార పార్టీ నాయకులు మా పార్టీ కార్యకర్తలను బెదిరించి పోలీస్ స్టేషన్ లో పెట్టి బెదిరించిన మండల ఎస్సై కి భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున పోలీస్ డిపార్ట్మెంట్ పై అధికారులైన డిజిపి కి డీఐజీకి ఎస్పీలకు పెంట్లవెల్లి మండల ఎస్సై పైన భారత రాష్ట్ర సమితి పార్టీ ఫిర్యాదు చేస్తుందని మాట్లాడారు. అదేవిధంగా ఎలక్షన్ కమిషనర్ కు కూడా భారత రాష్ట్ర సమితి పార్టీ ఫిర్యాదు చేస్తుంది అని ప్రెస్ మీట్ ద్వారా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడారు. నాలుగు మండలాలలో ఉన్న భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదు ఎవరి బెదిరింపులకు లొంగవద్దు మీకు నేను ఉన్నాను మీ వెంట భారత రాష్ట్ర సమితి పార్టీ ఉన్నది అంటూ పార్టీ కార్యకర్తలకు భరోసనిచ్చారు. రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎలక్షన్ లో గ్రామాలలో మన పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే విధంగా ప్రణాళికను సిద్ధం చేసుకుని అధికార పార్టీ నాయకులకు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠము మీరే చెప్పాలని కార్యకర్తలతో వివరించారు. గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులుగా మన పార్టీ నుండి నిలబడిన అభ్యర్థులకు ఓడిన అభ్యర్థులకు కష్టానికి నష్టానికి లాభానికి మీ వెన్ను వెంట భారత రాష్ట్ర సమితి పార్టీ మీకు అండదండలుగా ముందుంటుందని మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు.

## ఎన్నిక ప్రచారంలో దూసుకెళ్తున్న ఉంగరపు గుర్తు

**కృష్ణ (ప్రజా జ్యోతి)15 డిసెంబర్**

కృష్ణ మండల పరిధిలోని మురహారి దొడ్డి గ్రామంలో ఎన్నికల ప్రచారం వేడెక్కుతోంది. ఈ క్రమంలో సర్పంచ్ అభ్యర్థిగా ఉంగరం గుర్తుకు పోటీలో నిలిచిన అభ్యర్థి కుక్కునూరు పార్వతమ్మ తన ప్రచారాన్ని ముమ్మరంగా చేశారు. గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆమె ప్రజలకు పలు హామీలను వెల్లడించారు. ప్రత్యేకంగా, ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే ప్రతి ఇంట్లో పుట్టే ఆడపిల్లకు ?5,116 నగదు ప్రోత్సాహకంగా అందజేస్తామని పార్వతమ్మ ప్రకటించారు. ఈ హామీ స్థానిక మహిళల్లో ఆసక్తిని రేకెత్తించినట్టు ఎన్నికల రంగంలో కనిపించింది. ప్రచార యాత్రలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొనగా, ఉంగరం గుర్తుకు మద్దతు తెలపాలని పార్వతమ్మ కోరారు. రాబోయే రోజుల్లో మరిన్ని గ్రామాల్లో రంగు వైభవంగా ప్రచార%శీ% నిర్వహించారు. గ్రామాల్లో ఎన్నికల సందడి పెరుగుతున్న నేపథ్యంలో, అభ్యర్థుల హామీలు మరియు ప్రజల స్పందనపై అందరి దృష్టి నిలిచింది.



## మాజీ ఎమ్మెల్యేను పూలమాలతో సత్కరించిన నూతన సర్పంచ్ వెంకటేశ్వరమ్మ



### -మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ స్వగ్రామంలో సత్తా చాటిన కాంగ్రెస్ అభ్యర్థి వెంకటేశ్వరమ్మ

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 15:**
అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మహేశ్వరమ్మ 1707 ఓట్ల మెజారిటీతో గెలుపు.మాజీ ఎమ్మెల్యే సంపత్



కుమార్ స్వగ్రామం ఐజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ గా పోటీ చేసిన మహేశ్వరమ్మ సుధాకర్ గౌడ్ 1707 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగింది. గెలుపొందిన సందర్భంగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సంపత్ కుమార్ ని పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేసిన వెంకటేశ్వరమ్మ సుధాకర్ గౌడ్.సంపత్ కుమార్ కూడాగెలుపొందిన వార్డ్ మెంబర్లను కాంగ్రెస్ పార్టీ నాయకులను అభినందించడం జరిగినది.సంపత్ కుమార్ మాట్లాడుతూ..చిన్న తాండ్రపాడు గ్రామ ప్రజలు భారీ మెజార్టీతో వెంకటేశ్వరమ్మ ను గెలిపించినందుకు గ్రామ ప్రజలకి ధన్యవాదాలు నూతన సర్పంచ్ గా 20వ తేదీన బాధ్యతలు చేపట్టిన తర్వాత వెంకటేశ్వరమ్మ సుధాకర్ గౌడ్ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరతలను తీర్చే విధంగా ఉండాలని అంత మాత్రమే కాకుండా గ్రామ అభివృద్ధి కొరకై నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటుందని తెలపడం జరిగింది.

# ప్రశ్నించే గొంతులను గెలిపించండి

### సిపిఎం సీనియర్ నాయకులు బి రాములు

**అచ్చంపేట డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి)**
బొమ్మనపల్లి గ్రామపంచాయతీ సిపిఎం బలపరిచిన 1వ వార్డు అభ్యర్థి వర్ధ%శీ% సైదులు గెలిపించాలంటూ ఇంటింటా ప్రచారం చేయడం జరిగిందని సీనియర్ నాయకులు రాములు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బొమ్మనపల్లి గ్రామపంచాయతీ ఆదర్శ గ్రామం వార్డు లుగా తీర్చిదిద్దుతామని వారు అన్నారు గ్రామంలో మద్యం ఏరులై పారుతుంది వాటిని అరికట్టడానికి కృషి చేస్తామన్నారు. చదువుకున్న యువకులకు గ్రంథాలయం ఏర్పాటు చేసి పోటీ పరీక్షలకు ఏర్పాటు చేస్తాం గ్రామంలో అగత్యాలు జరగకుండా సీసీ కెమెరా ఏర్పాటు చేస్తాం ప్రభుత్వ పాఠశాలలను పిల్లల సంఖ్య పెంచి 10వ తరగతి వరకు ఏర్పాటు చేస్తాం ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా మన గ్రామంలోని నాణ్యత మైన విద్య అందించడానికి కృషి చేస్తాం జిల్లాలోనే క్రైమ్ రేటు లేని గ్రామంగా తీర్చిదిద్దుతంవ్యక్తి చనిపోతే కుటుంబానికి ఆదుకునే విధంగా ముందు ఉంటామని కోరుతున్నాం గ్రామంలో త్రాగునీరు విద్య వైద్యం ప్రజలకి అందుబాటులో ఉంచడానికి కృషి చేస్తాం ప్రతి నెలకి గ్రామంలో ప్రతి వార్డులో



మెడికల్ క్యాంప్ ఏర్పాటుకు కృషి చేస్తాం ఒక్కసారి ప్రజల కోసం పనిచేసే ప్రజా యువ నాయకుడికి అవకాశం ఇవ్వాలని ఇంటింటికీ ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు బి రాములు శివకుమార్ అడ్డకూలి సంఘం అధ్యక్షులు వెంకటయ్య దేవేందర్ రాజు వీరయ్య పర్వతాలు తదితరులు పాల్గొన్నారు

## లింగారెడ్డిపల్లిలో టిడిపి జెండా ఎగురవేసిన కావలి మొగులప్ప సర్పంచ్‌గా ఘన విజయం

**దామరద డిసెంబర్ 15 ( ప్రజాజ్యోతి):**
దామరగిద్ద మండలం లింగారెడ్డిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కావలి మొగులప్ప ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా టిడిపి పార్లమెంటు నియోజకవర్గ మాజీ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్ (ఈరన్న గౌడ్) నారాయణపేట పట్టణ అధ్యక్షుడు గోపాల్ యాదవ్ మదర్ఉసెన్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అశోక్ కలిసి సోమవారం మొగులప్పను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మొగులప్ప విజయం శుభసూచకమని వారు పేర్కొన్నారు. అలాగే మొగులప్పకు ఓటు వేసి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మద్దూర్ మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బి. శ్రీనివాస్ భార్య మల్లేశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆమెకు కూడా శుభాకాంక్షలు, శుభాభినందనలు తెలియజేశారు. “టిడిపి ఎక్కడ ఉంది?” అని ప్రశ్నించే వారికి ఇదే సమాధానమని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా టిడిపి పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్ (ఈరన్న గౌడ్)నారాయణపేట పట్టణ అధ్యక్షుడు గోపాల్ యాదవ్, మదర్ఉసెన్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జన్మదిన వేడుకలు



**కృష్ణ డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి)**
కృష్ణ మండల పరిధిలోని కున్సి గ్రామంలో కృష్ణ బిఆర్ ఎస్ యువ అధ్యక్షుడు గుర్జెల్ శివరాజ్ పటేల్ 46 వ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నిండు నూరేళ్లు క్షేమంగా ఉండాలని తెలుపుతూ ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్యకర్తలు శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు పార్టీ నాయకులు, పెద్దలు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## దామరగిద్ద ఉప సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నిక



**దామరగిద్ద డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):**
దామరగిద్ద గ్రామపంచాయతీలో కాంగ్రెస్%-%బీజేపీ మిత్రపక్షాల అభ్యర్థిగా బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు సత్తి సత్యనారాయణ సోమవారం ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సభ్యులంతా ఏకగ్రీవంగా మద్దతు తెలపడంతో ఆయన ఎన్నిక ఖరారైంది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మిత్రపక్షాల సమన్వయంతో తీసుకున్న ఈ నిర్ణయం గ్రామ అభివృద్ధికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఉప సర్పంచ్‌గా ఎన్నికైన సత్తి సత్యనారాయణ మాట్లాడుతూ తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని గ్రామ సంక్షేమం అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

## బాపన్‌పల్లిలో బొడ్రాయి వార్షికోత్సవ పూజలు

### - ఘనంగా అన్నదాన కార్యక్రమం
### - గ్రామ సర్పంచ్ గవినోళ్ళ శ్రీనివాస్

**దామరగిద్ద డిసెంబర్15 (ప్రజాజ్యోతి):**
దామరగిద్ద మండల పరిధిలోని బాపన్‌పల్లి గ్రామంలో బొడ్రాయి ఏర్పాటు చేసి సంవత్సరము పూర్తైన సందర్భంగా సోమవారం గ్రామంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మూడు బొడ్రాయిలకు సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. అనంతరం గ్రామ ప్రజల కోసం అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బాపన్‌పల్లి గ్రామ నూతన సర్పంచ్ గవి నోళ్ల శ్రీనివాస్ ఉప సర్పంచ్ అంజప్ప గ్రామ మాజీ సర్పంచ్ గవి నోళ్ల లక్ష్మప్ప ఊరబాయి తిప్పన్న మాజీ ఎంపీటీసీ శేఖర్ రాధాకృష్ణ నింగమొల్ల ఉమాపతి బోయిని గజాలప్ప గవినోళ్ల జనార్దన్ ఎరుకలి రాములు యాదగిరి సంతోష్ దొబ్బలి రాములు మెడేపల్లి దేవేందర్ చిన్నగారి నర్సప్పతో పాటు గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



